# కళాశాల సమాచారదర్శిని

**2019 - 2020**

## పాములపాటి బుచ్చినాయుడు కళాశాల

న్యాక్ బి+

నిడుబ్రోలు - 522 124.

# కళాశాల చరిత్ర

పాములపాటి బుచ్చినాయుడు కళాశాల పట్టణ వాతావరణమునకు దూరముగా పచ్చని పంటపొలాలు నడుమ నిర్మలమైన వాతావరణములో నిర్మించబడినది. కళాశాల ఆవరణలో అడుగు పెట్టినంతనే మన మనసు కెంతో ఉల్లాసం కలిగి అనిర్వచనీయమైన అనుభూతి కలుగుతుంది. క్రమశిక్షణతో విద్య, విజ్ఞానాలను పొందాలనే ఆసక్తి ఎన్నో క్రొత్త విషయాలను తెలిసికొనవలెననే ఉత్సుకత విద్యార్థులకు కలుగుతుంది.

పాములపాటి బుచ్చినాయుడు కళాశాల 1951లో స్థాపించబడినది. ఆచార్య యన్.జి.రంగాగారితో శ్రీ పి.బుచ్చినాయుడుగారు 1947లో యూరపు దేశములను సందర్శించినారు. అచట గ్రామ ప్రాంతములలోని కళాశాలలను చూసి ముగ్ధులైనారు. స్వదేశమునకు తిరిగి వచ్చిన తరువాత నిడుబ్రోలులో ఒక కళాశాలను స్థాపించవలెనను కోరిక వారికి కలిగినది. వారి భార్య శ్రీమతి వెంకటసుబ్బమ్మ గారు కూడ సహకరించినారు.రంగాగారు వారిని ప్రోత్సహించినారు. గ్రామీణ విద్యార్థులను ఉన్నత విద్యావంతులను చేయవలయునను ఉన్నతాశయముతో 1951లో కళాశాల నెలకొల్పబడినది. మొదట ఇది ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు అనుబంధ కళాశాలగా ఏర్పాటైనది. తదుపరి 1976 సంవత్సరములో నాగార్జున విశ్వవిద్యాలయమునకు అనుబంధ కళాశాలగా మార్చబడినది. శ్రీ బుచ్చినాయుడు గారు విద్యాపోషకులుగా శాశ్వతమైన కీర్తి పొందినారు.

ఆనాడు కళాశాలకు ఆశీస్సులను, శుభాకాంక్షలను అందజేసిన వారిలో ప్రముఖులు ఆచార్య యన్.జి.రంగా, శ్రీమతి భారతీదేవి రంగా, డా.వి.యస్. కృష్ణ (అప్పటి ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్), శ్రీ సి. శ్రీప్రకాశ (గవర్నర్, మద్రాసు రాష్ట్రము),శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ పి. తిమ్మారెడ్డి, శ్రీ. పి. రంగారెడ్డి, శ్రీ.వై.శివరామప్రసాద్ (చల్లపల్లి రాజు), శ్రీ కల్లూరి చంద్రమౌళి, శ్రీ. బి.యస్. మూర్తి (కేంద్రమంత్రి), డా.బి. గోపాలరెడ్డి, శ్రీ యమ్.ఆర్. అప్పారావు, శ్రీ జి.వి.చౌదరి, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్, అభినవ తిక్కన, శ్రీ తుమ్మల సీతారామమూర్తి మున్నగువారు.

కళాశాల కమిటీ సెక్రటరీలు శ్రీ పి.బుచ్చినాయుడు, శ్రీ యన్. వెంకట సుబ్బారావు గార్ల నిరంతర కృషి వలన నూతన భవనములు, ఆడిటోరియమ్, విద్యార్థుల విశ్రాంతి భవనము, విశాలమైన ఆట స్థలము అనతికాలంలోనే సమకూరినవి. వీటి వలన కళాశాలకు చక్కని రూపురేఖలు ఏర్పడినవి..

యువకులు, ఉత్సాహవంతులు కెప్టెన్ యన్.అంకప్పచౌదరి గారు కళాశాల సెక్రటరి మరియు కరస్పాండెంట్‌గా 1991 లో బాధ్యతలను స్వీకరించినారు. వారు ఆర్ట్స్‌బ్లాక్ (5 తరగతి గదులు) యన్.వి.యస్ బ్లాక్ (7 తరగతి గదులు) 10 సైకిలు షెడ్స్ నిర్మించి, కళాశాలను సర్వాంగ సుందరముగా తీర్చిదిద్దినారు.

ప్రస్తుతము కళాశాల సెక్రటరి మరియు కరస్పాండెంట్ బాధ్యతలను శ్రీ నన్నపనేని అన్నారావు గారు నిర్వహించుచున్నారు. వారు కళాశాల గ్రంథాలయ భవన నిర్మాణమును పూర్తి చేసినారు. గ్రంథాలయ నిర్మాణము కళాశాల పూర్వ విద్యార్థి సంఘము వారు లక్ష రూపాయలు విరాళము ఇచ్చినారు. గ్రంథాలయ భవనము క్రింద భాగములో బి.సి.ఎ. కంప్యూటర్‌ల్యాబ్, క్లాసురూములు ఏర్పరచినారు. 1999-2000 సం.లో శ్రీ అన్నారావు గారి ఆధ్వర్యములో మూడు కొత్త హైటెక్ కంప్యూటర్ కోర్సులు ప్రారంభించబడినవి. 1.బి.సి.ఎ; 2.బి.ఎస్.సి. కంప్యూటర్ సైన్సు; 3. బి.కాం కంప్యూటర్ అప్లికేషన్స్ శ్రీ అన్నారావు గారి పర్యవేక్షణలో కళాశాల శ్రీఘ్రగతిని అభివృద్ధి చెందుతూవున్నది..

## ముఖ్యదాతలు

శ్రీ పాములపాటి బుచ్చినాయుడుగారు ఒక లక్ష ఏబదివేల రూపాయలను విరాళముగా ఇచ్చినారు. ఇంకను కొన్ని ఎకరముల భూమిని కూడ ఇచ్చినారు. శ్రీమతి కొల్లి మంగమ్మగారు ఆమె భర్త శ్రీ కొల్లి కోటయ్య గారి జ్ఞాపకార్థము ఏడు ఎకరముల భూమిని దానము చేసినారు. శ్రీ నన్నపనేని వెంకటసుబ్బారావు గారు ఇరువది ఐదువేల రూపాయలను, శ్రీ పాములపాటి అంకినీడు ప్రసాద్ గారు (మాజీ పార్లమెంటు సభ్యులు, మాజీమంత్రి) ఇరువదివేల రూపాయలను విరాళముగా ఇచ్చినారు. ఇంకను అనేక మంది దాతలు తమ విరాళముల నొసంగినారు.

## కళాశాల అభివృద్ధి చరిత్ర

1951 మొదట కళాశాల నిడుబ్రోలులోని రామానీడు విద్యాలయములో ప్రారంభించబడినది. ఇంటర్మీడియట్ ఆర్ట్స్, కామర్స్ తరగతులతో ప్రారంభించబడినది. ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు అనుబంధ కళాశాలగా ఏర్పాటు చేయబడినది.

1953 ఇంటర్మీడియట్ సైన్సు తరగతులు ప్రారంభించబడినవి.

1955 బి.ఏ. డిగ్రీ తరగతులు ప్రారంభించబడినవి. శాశ్వతమైన ముఖ్యభవనము ప్రారంభించబడినది.

1956 కళాశాల క్రొత్తగా నిర్మించబడిన శాశ్వత భవనములోకి మార్చబడినది.

1959 బి.యస్.సి. డిగ్రీ తరగతులు ప్రారంభించబడినవి.

1959 ముఖ్య భవనము పై మొదటి అంతస్థు ప్రారంభోత్సవము.

1960 బి.కాం డిగ్రీ తరగతులు ప్రారంభించబడినవి.

1960 హాస్టలు భవన ప్రారంభము. 50 గదులు కలవు.

1962 ఆడిటోరియమ్ ప్రారంభము.

1964 విద్యార్థుల విశ్రాంతి భవన ప్రారంభము.

1967 బి.యస్.సి. డిగ్రీలో జియాలజీ శాఖ ప్రారంభించబడింది.

1968 కామర్స్ తరగతి గదుల భవన ప్రారంభము.

1969 రసాయనశాస్త్ర ప్రయోగశాల భవన ప్రారంభము.

1971 కళాశాల పరిపాలనా భవన ప్రారంభము.

1985 కళాశాల నాగార్జున విశ్వవిద్యాలయమునకు అనుబంధ కళాశాలగా మార్చబడినది.

1991 నాగార్జున విశ్వవిద్యాలయ కరస్పాండెన్స్ కోర్సుల కేంద్రము ప్రారంభము.

1992 బి.యస్.సి. డిగ్రీలో ఎలక్ట్రానిక్స్ శాస్త్రము ప్రవేశపెట్టినది.

1992 ఆర్ట్స్ తరగతి గదుల భవనము ప్రారంభము.

1995 యన్.వి.యస్.బ్లాకు భవనము ప్రారంభము ఇందు7తరగతి గదులు కలవు.

1995 గ్రంథాలయ భవన నిర్మాణము

1999 గ్రంథాలయ భవన నిర్మాణము పూర్తిగావించబడినది.

1999 బి.సి.ఎ., బి.యస్.సి. కంప్యూటర్ సైన్సు, బి.కాం. కంప్యూటర్ అప్లికేషన్ కోర్సులు ప్రవేశపెట్టబడినవి.

1999 యు.జి.సి. ఆర్థిక సహకారముతో నాలుగు క్లాసు రూముల నూతన భవన నిర్మాణము ప్రారంభించబడినది.

2001 నూతన భవన నిర్మాణము పూర్తి అయినది.

2005 యు.జి.సి. ఆర్థిక సహకారముతో మూడు క్లాసు రూముల నూతన భవన నిర్మాణము ప్రారంభించబడినది.

2006 యు.జి.సి. ఆర్థిక సహకారముతో రెండు క్లాసు రూముల నిర్మాణం జరిగింది. యు.జి.సి. ఆర్థికసాయంతో విద్యార్థినుల వసతి గృహ నిర్మాణం ప్రారంభించబడినది.

2010 యు.జి.సి. వారి ఆర్థికసాయంతో రెండు తరగతి గదుల నిర్మాణం జరిగింది. విద్యార్థినుల వసతి గృహ నిర్మాణం పూర్తి అయినది.

2011 యు.జి.సి. వారి ఆర్థికసాయంతో ఇండోర్ స్టేడియం నిర్మాణము ప్రారంభించబడినది.

2012 యు.జి.సి. వారి ఆర్థిక సాయంతో ఇండోర్ స్టేడియ నిర్మాణము పూర్తి అయినది.

2014 ఇంగ్లీషు లాబ్, ఇ-క్లాసు రూములు, ఆర్.ఒ.ప్లాన్ట్, జనరేటర్ సౌకర్యం కలుగజేయబడినది.

## కళాశాల ప్రిన్సిపల్‌గా పనిజేసినవారు

| | | |
|---|---|---|
| 1. | డా.ఐ.యస్.పీటర్ M.A.L.T.Ph.D (Lond) | 1951-53 |
| 2. | శ్రీ.వి. గోపాలమ్ M.A.L.T. | 1953-56 |
| 3. | శ్రీ సి.సుబ్రహ్మణ్యము M.A.L.T | 1956-57 |
| 4. | శ్రీ జి.వి.సుబ్బరామయ్య M.A.(Hons) | 1957-65 |
| 5. | శ్రీ జి. శ్రీమన్నారాయణ M.A. | 1965-74 |
| 6. | శ్రీ ఆర్. లక్ష్మయ్య M.A. | 1974-76 |
| 7. | శ్రీ యు. నాగేశ్వరరావు M.A. | 1976-77 |
| 8. | శ్రీ జి. శ్రీమన్నారాయణ M.A. | 1977-79 |
| 9. | శ్రీ యు. నాగేశ్వరరావు M.A. | 1979-84 |
| 10. | శ్రీ యన్.యల్.యన్. శాస్త్రి M.A. | 1984-91 |
| 11. | శ్రీ.యస్. సాంబశివరావు M.A. | 1991-93 |
| 12. | శ్రీ టి. శ్రీనివాసమూర్తి M.A. | 1993-95 |
| 13. | శ్రీ యం. యన్. అప్పారావు M.Sc | 1.1.96-30.6.96 |
| 14. | డా.కె. ఉమామహేశ్వరారవుM.Sc.Ph.D | 1.7.96-30-6-97 |
| 15. | శ్రీ బి. శివరామిరెడ్డి | 1.7.97-31.10.2001 |

| | | |
|---|---|---|
| 16. | డా.జి.చెంచయ్య | 1.11.2001-31.5.2005 |
| 17. | శ్రీ యస్.యన్.రహంతుల్లా | 1.6.2005-30.6.2006 |
| 18. | శ్రీ నన్నపనేని సుబ్బారావు | 1.7.2006-31.7.2008 |
| 19. | శ్రీమతి కె.పద్మావతి | 1.8.2008-31.7.2011 |
| 20. | శ్రీ పి.అమరేంద్రనాథ్ M.A. | 1.8.2011-30.11.2011 |
| 21. | డా.యన్.శివకుమారి M.A.,Ph.D | 1.12.2011- |

## అధ్యాపక వర్గము

| | | |
|---|---|---|
| 1. | డా.యన్.శివకుమారి M.A.,Ph.D | ప్రిన్సిపల్ |
| 2. | శ్రీ ఎ.నగేష్ M.A., M.Phil | ఇంగ్లీషు విభాగము |
| 3. | శ్రీమతి ఎస్.నాగవల్లి M.A., M.Phil | ఇంగ్లీషు విభాగము |
| 4. | శ్రీమతి యన్. వాణికుమారి M.A | ఇంగ్లీషు విభాగము |
| 5. | శ్రీ పి.వి. సుబ్బారావు M.A | ఇంగ్లీషు విభాగము |
| 6. | శ్రీ యం.సాయిబాబు M.A | ఇంగ్లీషు విభాగము |
| 7. | కుమారి కె. మాధురి M.A., | తెలుగు విభాగము |
| 8. | శ్రీమతి కె. సుమలత M.A | సంస్కృత విభాగము |
| 9. | శ్రీమతి వి. లక్ష్మి కుమారి M.A | సంస్కృత విభాగము |
| 10. | శ్రీ జె.రూయ్‌దాస్ M.A | హిందీ విభాగము |
| 11. | శ్రీ వి.పద్మజ M.Sc. | గణిత విభాగము |
| 12. | శ్రీ ఎ.మహేష్ M.Sc.,M.Phil | గణిత విభాగము |
| 13. | శ్రీ వి.శివాజీ M.Sc. | గణిత విభాగము |
| 14. | శ్రీ కె.శ్యామ్ M.Sc.,M.Phil | గణిత విభాగము |
| 15. | కుమారి కె.మాధవి M.Sc. | గణిత విభాగము |
| 16. | శ్రీ పి. శివప్రసాద్ M.Sc. | గణిత విభాగము |
| 17. | కుమారి సయ్యద్ షాహిన్నీసా M.Sc. | గణిత విభాగము |
| 18. | శ్రీ కె. సురేష్ కుమార్ M.Sc. | గణిత విభాగము |
| 19. | శ్రీమతి సి.హెచ్, శైలజ M.Sc. | గణిత విభాగము |

19. డా.కె.శ్రీకాంత్ M.Sc., M.Phil, Ph.D భౌతికశాస్త్ర విభాగము

20. డా. బి.వాల్టర్ రత్నకుమార్ M.Sc., M.Phil, Ph.D భౌతికశాస్త్ర విభాగము

21. శ్రీ కె.శ్రీనివాసరావు M.Sc., M.Phil భౌతికశాస్త్ర విభాగము

22. శ్రీ షేక్ అక్రమ్ M.Sc.,M.Phil భౌతికశాస్త్ర విభాగము

23. శ్రీ కె.చిత్తరంజన్ M.Sc భౌతికశాస్త్ర విభాగము

24. శ్రీ సి.హెచ్ కిషోర్ M.Sc భౌతికశాస్త్ర విభాగము

25. శ్రీమతి ఉషారాణి M.Sc భౌతికశాస్త్ర విభాగము

26. శ్రీ బి.యస్.ఆర్.యస్.కె. ప్రసాద్ M.Sc., B.Ed., భౌతికశాస్త్ర విభాగము

27. శ్రీ డి.మల్లేశ్వరరావు M.Sc., M.Phil రసాయనశాస్త్ర విభాగము

28. శ్రీ యం. వెంకటేశ్వరరావు M.Sc., M.Phil రసాయనశాస్త్ర విభాగము

29. శ్రీ సి.హెచ్. సుబ్రహ్మణ్యశాస్త్రి M.Sc రసాయనశాస్త్ర విభాగము

30. శ్రీ యన్.నాగరాజు M.Sc రసాయనశాస్త్ర విభాగము

31. శ్రీ బి. ఆంజనేయులు M.Sc రసాయనశాస్త్ర విభాగము

32. శ్రీమతి కె.జయలక్ష్మి M.Sc రసాయనశాస్త్ర విభాగము

33. శ్రీ యస్. నాగగోపా M.Sc రసాయనశాస్త్ర విభాగము

34. శ్రీ టి. శ్రీహర్ష M.Sc., B.Ed వృక్ష శాస్త్ర విభాగము

35. శ్రీ బి. ప్రభాకర్ M.Sc జంతు శాస్త్ర విభాగము

36. శ్రీ యస్. శ్రీనివాస్ M.Sc. జంతు శాస్త్ర విభాగము

37. శ్రీ సి.హెచ్. జాబ్‌దాస్ జంతు శాస్త్ర విభాగము

38. శ్రీ యన్. శ్రీనివాసరావు M.Sc. భూగర్భ శాస్త్ర విభాగము

| | | |
|---|---|---|
| 39. | శ్రీ బి.సుధాకరరెడ్డి M.Com., M.Phil | కంప్యూటర్ విభాగము |
| 40. | శ్రీమతి షేక్. నఫియున్నీసా | కంప్యూటర్ విభాగము |
| 41. | శ్రీ శ్రీమతి ఎ. మాధురి M.Sc. | స్టాటిస్టిక్స్ విభాగము |
| 42. | శ్రీమతి వి.సుజన M.Sc. | ఎలక్ట్రానిక్స్ విభాగము |
| 43. | పి. అమరేంద్రనాద్ M.A. | చరిత్ర విభాగము |
| 44. | శ్రీ జి. సాంబయ్య M.A | రాజనీతి శాస్త్ర విభాగము |
| 45. | శ్రీ బి. వెంకట్రావు M.Com, M.Phil, BGL | వ్యాపారగణితశాస్త్రవిభాగము |
| 46. | శ్రీ షేక్. నాగూర్‌బాషా M.Com | వ్యాపారగణితశాస్త్రవిభాగము |
| 47. | శ్రీ యమ్.శ్యామ్ ప్రసాద్ M.Com | వ్యాపారగణితశాస్త్రవిభాగము |
| 48. | శ్రీ కుమారి షేక్. అబీద M.B.A. | వ్యాపారగణితశాస్త్రవిభాగము |
| 49. | శ్రీ ఆర్. వెంకటేశ్వర్లు B.Com, BL | యమ్‌లా విభాగం |
| 50. | కె. శ్రీనివాసరావు M.A. | ఆర్థిక శాస్త్ర విభాగం |
| 51. | కె.భానుప్రసాద్ B.A., M.P.Ed | ఫిజికల్ డైరెక్టర్ |

## అధ్యాపకేతర సిబ్బంది

| | | |
|---|---|---|
| 1. | శ్రీమతి ఎ. రత్నశ్రీ B.A | సూపరింటెండెంట్ |
| 2. | శ్రీ యమ్.గణపతిరావు B.Com | సీనియర్ అసిస్టెంట్ |
| 3. | శ్రీ బి. శ్రీనివాసరావు B.Com. | జూనియర్ అసిస్టెంట్ |
| 4. | శ్రీ షేక్ సుభాని M.A | జూనియర్ అసిస్టెంట్ |
| 5. | శ్రీ జి.ప్రవీణ్‌కుమార్ M.Sc. | జూనియర్ అసిస్టెంట్ |
| 6. | శ్రీ డి.బాలపిచ్చయ్య B.A | కర్క్లు |
| 7. | శ్రీ పి. ప్రమీల B.Com | టైపిస్టు |

| | | |
|---|---|---|
| 9. | శ్రీ జె.రవీంద్రబాబు M.A., M.L.Sc | అసిస్టెంట్ లైబ్రేరియన్ |
| 10. | శ్రీ వేణుగోపాలరావు M.A | స్టోర్ కీపర్ |
| 11. | శ్రీమతి పి. సునీత B.A. | స్టోర్ కీపర్ |
| 12. | శ్రీ యమ్.డి. అబ్దుల్ షమీమ్ | మ్యూజియం కీపర్ |
| 13. | శ్రీమతి వై. శ్రీవల్లి | రికార్డ్ అసిస్టెంట్ |
| 14. | శ్రీ ఎ.హరిబాబు | రికార్డ్ అసిస్టెంట్ |
| 15. | శ్రీ కె. సునీత రాణి | రికార్డ్ అసిస్టెంట్ |
| 16. | శ్రీమతి జె. రాజ్యలక్ష్మి | రికార్డ్ అసిస్టెంట్ |
| 17. | శ్రీమతి పి. అనసూయ | రికార్డ్ అసిస్టెంట్ |
| 18. | శ్రీ పి. వెంకటేశ్వర్లు | స్వీపర్ |
| 19. | శ్రీమతి జె. అరుణశ్రీ | స్వీపర్ |
| 20. | శ్రీ యమ్.డి. మునఫ్ | వాచ్‌మెన్ |
| 21. | శ్రీ ఇ. ఏసుబాబు | స్కావెంజర్ |
| 22. | శ్రీ వై. భావన్నారాయణ | వాటర్‌మెన్ |
| 23. | శ్రీమతి వై. శివలీల | అటెండర్ |
| 24. | శ్రీ కె. కళ్యాణ చక్రవర్తి | అటెండర్ |
| 25. | శ్రీమతి సి.హెచ్. రాజ్యలక్ష్మి | అటెండర్ |
| 26. | శ్రీ బి. ప్రసాద్ | గేమ్స్ మార్కర్ |
| 27. | శ్రీ ఎ. అనీల్ | గేమ్స్ మార్కర్ |
| 28. | శ్రీ వంశీ కృష్ణారెడ్డి | అటెండర్ |
| 29. | శ్రీ వినయ్ కుమార్ | అటెండర్ |

## కళాశాలలోని ఇంటర్ మరియు డిగ్రీ కోర్సులు

కళాశాలలో ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ కోర్సులు కలవు. ఇంటర్‌లో M.P.C., Bi.P.C., M.E.C., C.E.C., & H.E.C. గ్రూపులు కలవు.

డిగ్రీలో ఈ క్రింది గ్రూపులు కలవు.

1. H.P.E. 2. H.E.P.

B.Com. డిగ్రీలో అన్ని కామర్సు సబ్జెక్ట్స్ ఉండును.

ప్రత్యేకంగా B.Com Computer Applications. ఉండును

Management Accountancy Subjects. ఉండును.

B.Sc Degree లో క్రింది గ్రూపులు కలవు.

1.M.P.C 2. M.P.G. 3.C.B.Z. 4.M.P.Cs.

5. M.S.Cs 6. M.E.Cs.

## క్రమశిక్షణ నిబంధనలు

మంచి ప్రవర్తన, క్రమశిక్షణ, శ్రమ, పట్టుదలలేని విద్య సముపార్జన వ్యర్థము. చదువులోనే కాక జీవితములో కూడా వీటికి ఎంతో ప్రాధాన్యత కలదు. కనుక విద్యార్థులందరు ప్రవర్తనా నియమావళిని తప్పక పాటించవలెను.

1. కళాశాలలో విద్యార్థుల ప్రవర్తనను నియంత్రించుటకు కళాశాలాధిపతి నిబంధనలను జారీచేయును.
2. క్రమశిక్షణను పాటించని విద్యార్థులపై Fine, Suspension Expulsion మున్నగు శిక్షలు విధించబడును. బయట కూడ విద్యార్థుల ప్రవర్తన గమనించబడును.
3. సమ్మె చేయు విద్యార్థులు స్కాలర్‌షిప్‌లను, జీతము రాయితీలను కోల్పోవుదురు.
4. హాజరు, క్రమశిక్షణ సరిగా లేని విద్యార్థుల తల్లిదండ్రులకు ఆ విషయము తెలియజేయబడును.
5. అధ్యాపకులు ఇచ్చిన సమాచారమును బట్టి క్రమశిక్షణ నియమావళిని ఉల్లంఘించిన విద్యార్థులకు టి.సి. ఇవ్వబడును.
6. పబ్లిక్ పరీక్షలు వ్రాయుటకు 75% హాజరు కావలెను.

7. విద్యార్థులు సకాలములో కళాశాలకు వచ్చి వారి వారి తరగతి గదులలో కూర్చొనవలెను. అధ్యాపకుని అనుమతి లేకుండా గది నుండి బయటకు రాకూడదు. విద్యార్థులు, విద్యార్థినులు పరస్పర సోదర భావముతో మెలగవలెను. ప్రవర్తన సరిగాలేని విద్యార్థి అధ్యాపకునిచే క్లాసు నుండి వెడల గొట్టబడును. క్లాసులు లేనప్పుడు విద్యార్థులు వరండాలలో, కళాశాల ఆవరణలో తిరుగరాదు.

8. కళాశాల జారీ చేయు గుర్తింపు కార్డు (Identity Card) విద్యార్థులు తమ వద్ద నిత్యము ఉంచుకొనవలయును.

9. కళాశాల ఆవరణ ప్రక్కన గల పొరుగువారి తోటలలోనికి విద్యార్థులు వెళ్లిన శిక్షించబడుదురు.

10. రైల్వే అధికారుల ఆజ్ఞల ప్రకారము విద్యార్థులు రైలు మార్గమును రాకపోకలకు ఉపయోగించరాదు. ప్రమాదములు జరుగవచ్చును.

11. క్లాసులు ముగిసిన తరువాతనే ఆట స్థలములోనికి వెళ్లి ఆడుకొనవలెను.

12. విద్యార్థులు అధ్యాపకేతర సిబ్బందితోను, ఆఫీసు వారితోను, ప్రయోగశాలలోను సరియగు రీతిలో ప్రవర్తించవలెను.

13. విద్యార్థులు ఆదర్శవంతముగా ప్రవర్తించుచు కళాశాల ప్రతిష్ఠను ఇనుమడింపజేయవలెను.

14. విద్యార్థులు సకాలములో కళాశాలకు వచ్చి తరగతి గదులకు చేరుకొనవలెను. సైకిల్ షెడ్ల వద్ద, వరండాలలో నిలబడరాదు.

15. రెండవ గంట కొట్టిన తర్వాత వచ్చిన విద్యార్థులకు హాజరు వేయబడదు.

16. అధ్యాపకుడు హాజరుకాని పీరియడులో రీడింగు రూముకు వెళ్ళి చదువుకొనవలెను.

17. కళాశాలకు సెల్‌ఫోన్ తీసుకురాకూడదు.

## వ్యక్తిగత సలహా పథకము

ఈ పథకము క్రింద ఒక అధ్యాపకుని పర్యవేక్షణలో 20 నుండి 25 మంది విద్యార్థులు ఉండెదరు, వారికి అధ్యాపకుడు చదువుకు, ప్రవర్తనకు సంబంధించిన చక్కని సలహాలనిచ్చును. ఈ సలహా సమావేశములు ప్రతి రెండు నెలలకు జరుగును. ఈ పథకము అధ్యాపకులకు విద్యార్థులకు మధ్య సత్సంబంధములు ఏర్పడుటకు దోహదము చేయును. విద్యార్థుల వివరములన్నియు ఒక రిజిష్టరులో వ్రాయబడును.

## కళాశాల గ్రంథాలయము

గ్రంథాలయమునందు అరవై వేల పుస్తకములు గలవు. ఆచార్య యన్.జి.రంగా గారు రూ.15,000/- విలువైన పుస్తకములను బహూకరించినారు. శ్రీ పి.బుచ్చినాయుడు గారు రూ.5,000/- విలువైన పుస్తకములను బహూకరించినారు. సేవా ధర్మపరాయణులు శ్రీ కారుమంచి వెంకటసుబ్బయ్య గారు రూ.8,000/- విలువైన పుస్తకములనొసంగినారు. మద్రాసులోని అమెరికా దేశ సమాచార కేంద్రమువారు రూ.25,000/- విలువైన పుస్తకములనొసంగినారు. లండన్‌లోని బ్రిటీషు కౌన్సిలు వారు రూ.20,000/- విలువైన పుస్తకములను కానుకగా ఇచ్చినారు. (విశ్వవిద్యాలయ గ్రాంట్స్ కమీషనువారు ప్రతి సంవత్సరము రూ.50,000/- లను పుస్తకములను కొనుటకు ధనము మంజూరు చేయుచున్నారు.)

గ్రంథాలయము, రీడింగు రూము నియమ నిబంధనలను అందరు విధిగా పాటించవలెను.

విద్యార్థుల సౌకర్యార్థము పాఠ్య పుస్తకముల గ్రంథాలయము బుక్- బ్యాంక్ గ్రంథాలయములు కలవు. సంవత్సరం చివర విద్యార్థులు విధిగా గ్రంథాలయ పుస్తకములను తిరిగి ఇచ్చివేయవలెను.
గ్రంథాలయము నందు నెట్‌రిసోర్స్ సెంటర్ మరియు జిరాక్స్ సౌకర్యము కలదు.

## విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలలు

పూర్తి సాధన సంపత్తులతో, రసాయనశాస్త్ర, భౌతికశాస్త్ర, వృక్షశాస్త్ర, జంతుశాస్త్ర, భూగర్భశాస్త్ర (జియాలజీ), ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్, ఆంగ్లభాష ప్రయోగశాలలు కలవు. ఇంకను వృక్షశాస్త్ర, జంతుశాస్త్ర విభాగములందు వస్తు ప్రదర్శన కేంద్రములు(మ్యూజియములు) గలవు. ప్రతి సంవత్సరము బోటనీ విజ్ఞాన, వస్తు సేకరణ యాత్ర నిర్వహించబడును.

## పరీక్షలు

సెప్టెంబరు, డిశంబరులో నిర్వహించు కళాశాల పరీక్షలు గాక, ప్రతి వారము నందు (వార పరీక్షలు) జరుపబడును. అధ్యాపకులు విద్యార్థులకు దోషములను తెలియజేయుచు, తగిన సూచనలను చేయుచుందురు.

ప్రతినెల విద్యార్థుల విద్యాభివృద్ధి పత్రములు వారి వారి తల్లిదండ్రులకు పంపబడును. వీటిలో విద్యార్థుల హాజరు, కళాశాల పరీక్షలలో వారికి వచ్చిన మార్కులు మరియు తగిన సలహాలు వ్రాయబడును. పరీక్షలలో తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వబడును.

## యన్.సి.సి.

1956లో కళాశాలలో **N.C.C.** ప్రారంభించబడినది. **N.C.C.** 10 వ బెటాలియన్ ముఖ్య కేంద్రము కూడ నిడుబ్రోలులోనే స్థాపించబడినది. అప్పటి సర్కిల్ కమాండర్ లెఫ్టినెంట్ కల్నల్ వి.యల్.యన్.చౌదరి గారి ఆశీస్సులతో ఏర్పాటు చేయబడినది. దీనిలో **N.C.C.Coy; N.C.C.R.Coy** విభాగములు కలవు. ప్రస్తుతము 22(A) BN N.C.C.Tenali వారి ఆధ్వర్యములో కళాశాల శాఖ నిర్వహించబడుచున్నది. సంవత్సరమునకు 40 **Parades** జరుపబడును. ఒక రెండు గంటలు జరుగును. **N.C.C.**లో 2 సంవత్సరములు ఉన్న విద్యార్థులు **'B'** సర్టిఫికెట్ పరీక్షకు, 3 సంవత్సరములు ఉన్నవారు **'C'** సర్టిఫికెట్ పరీక్షకు, కూర్చొనవచ్చును. ఈ సర్టిఫికెట్స్ ఉన్నవారికి మెడికల్ మరియు ఇంటనీరింగ్ కళాశాలలో 2% seats రిజర్వు చేయబడియున్నవి. ఇంకను వీటి వలన భారతీయ సైన్యములో ఉద్యోగములు పొందుటకు మంచి అవకాశములు కలవు. ప్రతి సంవత్సరము **N.C.C.** విద్యార్థులకు 3 లేదా 4 Camps నిర్వహించబడును. ఈ కళాశాల నుండి ప్రతి సంవత్సరము ఒకరు లేదా ఇద్దరు లేదా ముగ్గురు Republic Day ఉత్సవములకు Select అవుచున్నారు. ఇది కళాశాలకు ఎంతో గర్వకారణము.

## ఇప్పటివరకు కళాశాల యస్.సి.సి. ఆఫీసర్స్‌గా ఈ క్రింది అధ్యాపకులు పనిచేసినారు.

| | | |
|---|---|---|
| 1. | శ్రీ ఎ.పురుషోత్తము M.A | ఇంగ్లీషు శాఖాధ్యక్షులు |
| 2. | శ్రీ జె.పరశురామయ్య M.Sc. | భౌతికశాస్త్ర శాఖాధ్యక్షులు |
| 3. | శ్రీ జె.పి. వెంకటేశ్వర్లు M.Sc. | ఫిజిక్స్‌అధ్యాపకులు |
| 4. | శ్రీ యు. నాగేశ్వరరావు M.A. | మాజీ ప్రిన్సిపాల్ |
| 5. | శ్రీ టి. సత్యనారాయణ M.A. | తెలుగు శాఖాధ్యక్షులు |
| 6. | శ్రీ యస్.యల్.యన్ శాస్త్రి M.A. | మాజీ ప్రిన్సిపాల్ |
| 7. | శ్రీ పి. చెంచయ్య, | ఫిజికల్ డైరెక్టర్ |
| 8. | శ్రీ యస్.సాంబశివరావు M.A. | మాజీ ప్రిన్సిపాల్ |
| 9. | శ్రీ మేజర్ సి. వెంకటేశ్వర్లు M.A. | గణితశాస్త్ర శాఖాధ్యక్షులు |
| 10. | శ్రీ పి. అమరేంద్రనాద్ M.A. | చరిత్రశాఖాధ్యక్షులు |
| 11. | శ్రీ పి.ప్రసాదరావు M.A. | చరిత్రశాఖ |
| 12. | శ్రీ కె. భానుప్రసాద్, B.A., M.P.Ed. | (2006-07) |

## N.S.S. (జాతీయ సేవా పథకము)

మహాత్మాగాంధీ శత జయంతి సందర్భముగా 1969 లో N.S.S. కళాశాలలో ఏర్పాటు చేయబడినది. విద్యార్థులలో సుగుణములను ముఖ్యముగా సేవా భావమును పెంపొందించుట దీని పరమాశయము. 1994 వ సంవత్సరములో దీని రజతోత్సవములు జరిగినవి. కళాశాలలో రెండు యూనిట్లు కలవు. ప్రతి యూనిట్ నందు 100 మంది విద్యార్థులు కలరు. రెండవ యూనిట్ 1978లో ప్రారంభించబడినది. వీటి కార్యక్రమములు అనేక విధాలుగా ఉపయోగకరమైనవి.

## ఇప్పటివరకు యూనిట్-1లో ఆఫీసర్స్‌గా ఈ క్రింది అధ్యాపకులు పనిచేసినారు.

1. శ్రీ యం. నారయ్యప్పారావు, M.Sc.
2. శ్రీ బి. శివరామిరెడ్డి, M.Sc.
3. శ్రీ జి. ప్రభాకరరావు M.Sc.

4. శ్రీ.కె. వెంకటరమణ M.Sc.

5. శ్రీ ఆర్. సుబ్బారావు, M.Sc.

6. శ్రీ బి. వెంకటరావు, M.Com, M.Phil.

7. శ్రీ కె. భానుప్రసాద్, BA, M.P.Ed.,

8. శ్రీ ఎ. మహేష్ M.Sc. M.Phil.

## ఇప్పటివరకు యూనిట్ -2 లో ఆఫీసర్స్‌గా ఈ క్రింది అధ్యాపకులు పనిచేసినారు

1. శ్రీ జి. నరసింహమూర్తి, M.A.
2. శ్రీ యస్.యన్. రహంతుల్లా, M.A.
3. శ్రీ కె. వెంకటేశ్వర్లు M.Com.
4. శ్రీ ఎ. కన్నయ్య, M.A.
5. శ్రీ కె. చెంచురామయ్య, B.Sc.
6. శ్రీ టి. వీరయ్యచౌదరి, B.Sc., M.P.Eid, M.Phil.
7. శ్రీ కె. రామచంద్రరావు, M.A., B.Ed, B.L.S.C., లైబ్రేరియన్
8. శ్రీ యమ్. వెంకటేశ్వరరావు M.Sc.
9. శ్రీ షేక్ అక్రమ్ M.Sc.
10. శ్రీ టి. శ్రీహర్ష M.Sc.
11. శ్రీ బి. సుధాకరరెడ్డి M.Com, MBA.,

## వ్యాయామ విద్యాశాఖ

ఈ శాఖను ఫిజికల్ డైరెక్టరుగారు నిర్వహించెదరు. కళాశాలలో విశాలమైన ఆటస్థలము, ఇండోర్ స్టేడియం మరియు జిమ్ కలవు. వీటి వలన విద్యార్థులకు చక్కని ఆరోగ్యము లభించును. మంచి క్రమశిక్షణ అలవడును. కళాశాలలో క్రికెట్, వాలీబాల్, షటిల్, కబడి, ఖో-ఖో, టేబుల్ టెన్నిస్ మున్నగు ఆటలలో విద్యార్థులు పాల్గొనుచుందురు. ఆటలలో నైపుణ్యము గల విద్యార్థులు అంతర్ కళాశాలల పోటీలకు పంపబడుదురు. విద్యార్థినులకు ప్రత్యేక సదుపాయములు కలవు.

## దృశ్య - శ్రవణ విద్యాశాఖ

కళాశాలలో Audio - Visual Education శాఖ కలదు. ఈ శాఖ నిర్వహణలో 16 ఎ.ఎ ప్రాజెక్టర్, టేప్‌రికార్డర్, గ్రామఫోను, అనేక రికార్డులు, మైకులు మున్నగునవి కలవు. కళాశాలలో జరుగు అన్ని సభలకు కావలసిన మైకు, లైటింగ్, సౌకర్యములు ఈ శాఖ వారు ఏర్పాటు చేయుదురు.

కళాశాల Audio - Visual Education విభాగానికి 2014-15 సంవత్సరానికి గాను యు.జి.సి. వారు ఇచ్చిన నిధులతో ఈ క్రింది ఆధునిక దృశ్య, శ్రవణ పరికరాలను సమకూర్చటం జరిగినది. 1. హైవాట్ ఆంప్లిఫియర్‌లు, 2. హైవాట్ అవుట్ పుట్ వాల్‌మౌంట్ స్పీకర్‌లు 3. పోడియం స్టాండ్‌లు, మైక్‌లు, 4. మిక్సర్, 5. కార్డ్‌లెస్ మైక్‌లు, స్టాండ్ మైక్‌లు, 6. మెగాఫోన్‌లు, 7. సి.డి. ప్లేయర్

## సహకార వినియోగ కేంద్రం

కళాశాలలో Co-operative Store కలదు. విద్యార్థులు, అధ్యాపకులు దీనిలో సభ్యులు. దీని ద్వారా విద్యార్థులకు కావలసిన Text-Books, Records, Note-Books అమ్మబడును.

## స్కాలర్‌షిప్పులు

విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు మంజూరు చేయు అనేక రకముల స్కాలర్‌షిప్స్ కలవు. S.C., S.T., B.C., విద్యార్థులకు, అంగవైకల్యాము కలిగిన విద్యార్థులకు, ఆర్థికముగా వెనుకబడిన తరగతుల వారికి, తెలివైన వారికి స్కాలర్‌షిప్పులు కలవు. ఇంకను హిందీ చదువుచున్న విద్యార్థులకు, స్వాతంత్ర్య సమరయోధుల కుమారులకు ప్రత్యేకముగా స్కాలర్‌షిప్పులు కలవు. ఆఫీసులో వీటికి సంబంధించిన అప్లికేషన్స్ లభించును. ఇంకను అనేక ఫీజు రాయితీలు కలవు.

## పేద విద్యార్థుల సహాయనిధి

ఏ స్కాలర్‌షిప్ రాని పేద విద్యార్థులకు ఆర్థిక సహాయము ఈ నిధి నుండి లభించును. దీనిని చూచుటకు నలుగురు సభ్యులు గల ఒక అధ్యాపక సంఘము కలదు.

## నైపుణ్యాభివృద్ధి

విద్యార్థిని విద్యార్థులు పోటీ పరీక్షలలో విజయం సాధించుటకు కళాశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థకు అనుసంధానం చేసి తద్వారా విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవటానికి తరగతులు నిర్వహించబడుచున్నాయి.